విలీనమే ప్రజాపాలన..

- సెప్టెంబర్ 17కు విశిష్టత : జాతీయ జెండావిష్కరణలో ప్రీతం
- పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రీతం

వనపర్తి, సెప్టెంబర్ 17(నమస్తే తెలంగాణ): సెప్టెంబర్ 17,1948న తెలంగాణ దేశంలో విలీనమై రాచరిక పాలన నుంచి ప్రజాపాలన దిశగా రూపుదిద్దుకున్నదని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో ప్రీతం జాతీయ జెండాను ఆవిష్కరించారు. విమోచన పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల స్తూపానికి ప్రీతం పుష్పాంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెలే తూడి మేఘారెడ్డిలతో కలిసి ప్రజల నుద్దేశించి ప్రీతం మాట్లాడారు. సెప్టెంబర్ 17వతేదీకి ఓ విశిష్టత ఉంది,77ఏండ్ల కిందట ఇదే రోజున మన తెలంగాణ దేశంలో అంతర్భాగమైందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన దిశగా పరివర్తనం చెందిన క్రమంలో ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుందన్నారు. అనంతరం బాలభవన్, కేజీబీవీ విద్యార్థిని చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఎస్పీ రాందాస్ తేజావత్, మున్సిపల్ చైర్మెన్ మహేశ్,మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చుదిద్దుతా : ఎంపీ మల్లు రవి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎంపీ మల్లు రవి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి దిశపై ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీల్లో ఉన్న సమస్యలు,విద్యార్థులకు అందిస్తున్న సేవలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. ఆయా విద్యాలయాల్లో ఖాళీలుంటే వెంటనే భర్తీ చేయాలని, సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ద్వారా తనకు ప్రతిపాదించాలని, విద్యార్థులకు మెరుగైన వసతులు, భోజనాలు అందించేలా వార్డెన్లు, ప్రిన్సిపాళ్లు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు వారంలో రెండు రోజులు డ్రైడేను నిర్వహించాలని సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ జిల్లాకు రైల్వేలైన్, జాతీయ రహదారి మంజూరు చేయాలన్నారు. అలాగే అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయించాలని , వివిధ పథకాలను వనపర్తికి మంజూరు చేసే విధంగా ఎంపీ కృషి చేయాలని కోరారు. ఏఎస్పీ రాందాస్ తేజావత్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దిశ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

వీపనగండ్ల, సెప్టెంబర్17: భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని సీపీఎం పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న సీపీఎం జిల్లా మూడో మహాసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగించిన తెలంగాణ రైతాంగ పోరాటం దేశంలో భూసంస్కరణలకు దారి చూపిందన్నారు. కార్యక్రమం లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు మండల నాయకలు బాల్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి

- డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

కొత్తకోట, సెప్టెంబర్ 17 : జిల్లాలోని సహకార సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట పట్టణ సమీపంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో జిల్లాలోని పీఏసీసీఎస్ చైర్మన్లు, డీసీసీబీ డైరెక్టర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల్లో ఇది వరకు తీసుకున్న రుణాలను వసూళ్లు చేయాలని, సహకార సంఘాల్లో రుణమాఫీ అయిన రైతులకు రుణాలు ఇవ్వాలని పీఏసీసీఎస్ అధ్యక్షులకు, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. ఆసైన్డ్ పట్టాలు ఉండి రుణమాఫీ పొందిన రైతులకు సైతం రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కొత్తకోట పీఏసీసీఎస్ చైర్మన్ కొట్టం వంశీధర్‌రెడ్డి, పామాపురం చైర్మన్ వాసుదేవారెడ్డి, పెద్దమందడి పీఏసీసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, పెబ్బేరు పీఏసీసీఎస్ చైర్మన్ కోదండరాంరెడ్డి, వనపర్తి పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్రావ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కొత్తకోట,సెప్టెంబర్ 17: కొత్తకోట పట్టణానికి చెందిన మెడిశెట్టి రాజు కూతురు అనారోగ్యానికి గురికావడంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నది. ప్రభుత్వం నుంచి రూ.3లక్షల చెక్కు మంజూరు కాగా మంగళవారం ఆ చెక్కును రాచాల యుగేందర్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అందుకు సీఎంకు, యుగేందర్‌గౌడ్‌కు బాధిత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంజన్నయాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **FAISAL BIN MOHSIN AL AUBASANI,** S/o **MOHSIN BIN HASAN** R/o H.No:1-5-29/1/A, Hashmi Street, Newtown , Mahabubnagar Town and Dist Mahabubnagar T.G., hereby declare that I, have changed my name from **FAISAL BIN MOSIN** (old name) to **FAISAL BIN MOHSIN AL AUBASANI** S/o **MOHSIN BIN HASAN** (new name).

NT-MBNR

CHANGE OF NAME

★**I, NEMATHUNISSA BEGUM, R/o. 2-9-36,** Market Road Clock Tower, Mahbubnagar-509 001, T.S. I have Changed My Name as "NEMATH UNNISA, W/o. Mohammad Yousuf".

NT-335814

WANTED

★**త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331771-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

గద్వాల జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోటలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

పెబ్బేరులో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వానిది నీచమైన చర్య

- బీఆర్ఎస్ నాయకులు బాసు హన్మంతు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు
- తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

గద్వాల, సెప్టెంబర్17: తెలంగాణ తల్లి విగ్రహం స్థాపించే దగ్గర రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ నీచమైన చర్య అని బీఆర్ఎస్ నాయకులు బాసు హన్మంతు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు అన్నారు.తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహంతోపాటు తెలంగాణలో ఎంతో మంది మేధావుల విగ్రహాలు పెట్టకుండా రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం మాత్రమే ఉండాలని ఎవరి విగ్రహం ఉండకూడదన్నారు. విగ్రహ మార్పు చేయకుంటే తెలంగాణ వాదులు, ప్రజలు సీఎంకు తగిన బుద్ధి చెబుతారన్నారు. అక్కడ తెలంగాణ తల్లితో పాటు అమరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, అతికూర్ రెహమాన్, రాజు, తిరుమలేశ్, మక్బూల్, శ్రీరాములు,బీచుపల్లి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి

: బీఆర్ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య డిమాండ్

అయిజ, సెప్టెంబర్ 17 : తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయ సమాధి కాక తప్పదని, తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానపర్చిన సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పల్లయ్య క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు కేసీఆర్ స్థలం నిర్దేశించారని, ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి మచ్చ తెచ్చారన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్దేశించిన స్థలంలోనే తెలంగాణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం ఢిల్లీ బాసుల మెప్పు కోసం తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని అగౌరవపరిచే విధంగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం క్షమాపణ చెప్పి వేరే చోట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేశ్, దేవరాజు, తిమ్మప్ప, ఉరుకుందు, కృష్ణ, రాజు, వీరేశ్, ప్రకాశ్, చిన్న రాజు పాల్గొన్నారు.

తెలంగాణ సమాజానికి అవమానం

: మాజీ జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

కొత్తకోట,సెప్టెంబర్ 17 : సచివాలయం ఎదుట మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ సమాజాన్ని అవమానపరిచారని మాజీ జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని రాచ మర్యాదలతో గాంధీ భవన్‌కు తరలిస్తామని, ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ పెద్దల మెప్పు పొందటానికే ఇలాంటి చర్యలకు ఉపక్రమించారన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ సమాజం ఉరుకోదని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంతమౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, బీఆర్ఎస్ నేతలు చెన్నకేశవరెడ్డి, బాబురెడ్డి, వాసురెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

పెబ్బేరు, సెప్టెంబర్ 17 : పెబ్బేరులో మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం క్షీరాభిషేకం. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు, నాయకులు గోపిబాబు, విశ్వరూపం, మేకల ఎల్లయ్య, మజీద్, వెంకటన్నగౌడ్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, సెప్టెంబర్ 17: హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పురుషోత్తం రెడ్డి, వేణుయాదవ్, సేనాపతిచారి, రమేశ్, సురేశ్, కురుమూర్తి, రాము లు, సత్తన్న, ఆంజనేయులు, నాగభూషణం, మొగులయ్య, కృష్ణారెడ్డి, రాజు, కురుమన్న, యాదయ్య తదితరులు ఉన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రం నుంచి గోపాల్‌పేట వరకు బైక్ ర్యాలీగా వెళ్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లా ఘణపురంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 17 : తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టకుండా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంతో మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ నేతలు మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసన తెలిపారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజ లు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రాళ్లకృష్ణయ్య, సామ్యనాయక్, వెంకటేశ్, మన్నెంగౌడ్, రవీందర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, బాల్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్, సత్యం, కరీం ఉన్నారు.

పెద్దమందడిలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నాం

- ప్రభుత్వ సలహాదారుడు ఏపీ జితేందర్‌రెడ్డి

గద్వాల,సెప్టెంబర్17: రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు 48గంటల లోపే అమలు చేయడం ప్రారంభించిందని ప్రభుత్వ సలహాదారుడు ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారుడు జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం నాయకత్వంలో సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో కొన్నింటిని ప్రభుత్వం 48గంటల్లో అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. మహిళలకు తొలిప్రాధాన్యత ఇస్తూ ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో అమలు చేసి వారికి చేయూతనిచ్చిందన్నారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని స్మృతివనంలో కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అమరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి,విజయుడు,అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు,నర్సింగరావు,ఆర్డీవో రాంచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు హన్మంతు, దొడ్డప్ప, పీఏసీపీఎస్ చైర్మన్ సుభాన్ నాయకులు బాద్మిశివకుమార్, గట్టు తిమ్మప్ప, బందారి భాస్కర్,శ్రీధర్‌గౌడ్, రామన్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి జెండా విష్కరణ చేశారు.

మదనాపురంలో జాతీయజెండాను ఎగురవేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, సెప్టెంబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించుకున్నారు. పోలీస్‌స్టేషన్, పీఏసీసీఎస్ కార్యాలయం, మార్కెట్‌యార్డ్, ఐసీడీఎస్, ఐకేపీ తదితర కార్యాలయాల్లో త్రివర్ణపథకాన్ని ఎగురవేసి ప్రజాపాలన సందేశాన్ని వినిపించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ జిల్లా, పట్టణ కార్యాలయాల్లో వేర్వేరుగా కాంగ్రెస్ నాయకులు ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే మేఘారెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోఅదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి పదోపటాలంలో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జాతీయసమైక్యాతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జోగులాంబ జిల్లా కేంద్రంలో జెండావిష్కరణ చేస్తున్న ఏపీ జితేందర్‌రెడ్డి

గుళికల మందు తాగి వ్యక్తి మృతి

గోపాల్‌పేట, సెప్టెంబర్ 17 : గుళికల మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పొల్కెపహాడ్‌లో చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన బాదం శ్రీనివాసులు (60) నాలుగేండ్లుగా ఆస్తమాతో బాధపడుతున్నాడు. ఆబాధ భరించలేక మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుళికల మందు తాగాడు. తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం అతడిని వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతు చిన్నారి మృతి

ఉండవెల్లి, సెప్టెంబర్ 17 : కారు బోల్తా పడిన ఘటనలో చిన్నారి మృతి చెందిన్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు. ఏఎస్సై సుబ్బారెడ్డి కథనం ప్రకారం పశ్చిమ బెంగాళ్‌కు చెందిన రామాంజన్ బెనర్జీ అతడి స్నేహితుడు జినేశ్ మహారాష్ట్రలో వేర్వేరు బ్యాంక్‌లో మేనేజర్‌లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే ఇద్దరు స్నేహితులు తమ కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రకు పాండిచ్చేరి, తిరుపతికి వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఉండవెల్లి శివారులో కారు టైర్ పేలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రామాంజన్ బెనర్జీ, అంతర దంపతుల కూతురు అద్విత్య(5) తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం కర్నూల్ దవాఖానకు తరలించారు. అయితే చిన్నారి చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందింది. పాప తండ్రి ఫిర్యాదు మేరకు కారు యజమాని, డ్రైవర్ జినేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

మనస్తాపంతో వ్యక్తి మృతి

రాజోళి, సెప్టెంబర్ 17 : కాపురానికి భార్య రావడం లేదని మనస్తాపంతో భర్త పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన బుడమొర్సు గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై జగదీశ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన చిన్న మద్దిలేటి (40) మద్యానికి మానిసై భార్యను తరచుగా వేధించేవాడు. దీంతో ఆమె పుట్టింటికి పెద్ద తాండ్రపాడుకు వెళ్లింది. భార్య రాలేదనే కోపంతో సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మద్దిలేటి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కేటీదొడ్డి, సెప్టెంబర్ 17 : బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం మైలగడ్డ గ్రామానికి చెందిన తిమ్మన్న(65) మైలగడ్డ స్టేజి వద్ద రాయిచూర్-గద్వాల రోడ్డును దాటుతున్న క్రమంలో కుచినేర్ల గ్రామానికి చెందిన నిఖిల్ బైక్‌పై గద్వాలకు వెళ్తూ తిమ్మన్నను ఢీకొట్టాడు. దీంతో తిమ్మన్నకు తీవ్ర గాయాలు కావడంతో గద్వాల దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతున్న తిమ్మన్న మంగళవారం మృతి చెందాడని తెలిపారు. మృతుని కుమారుడు మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ముగిసిన సౌత్‌జోన్ కబడ్డీ పోటీలు

గద్వాల రూరల్, సెప్టెంబర్ 17 : మండలంలోని వీరాపురం వద్ద ఉన్న ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం నుంచి నిర్వహించిన సీబీఎస్‌సీ సౌత్‌జోన్ బాలుర కబడ్డీ పోటీలు మంగళవారంతో ముగిశాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకటేశ్వర్లు, డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్ పాల్గొని విజేతల బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో 46పాఠశాలలకు చెందిన విద్యార్థులను మూడు గ్రూపులుగా విభజించారు. 15 అండర్-19 జట్లు, 21 అండర్-17జట్లు, 24 అండర్-14జట్లు పాల్గొన్నాయి. అండర్-17 విభాగంలో ఏస్ఆర్ విద్యానికేతన్ పాఠశాల క్రీడాకారులు విన్నర్, సాయి సుధ ఇంగ్లిష్ మీడియం పాఠశాల రన్నర్‌గా నిలిచాయి. అదే విధంగా అండర్-14 విభాగంలో ప్రకాశ్ విద్యానికేతన్ విన్నర్‌గా, వెరిటస్ సైనిక్ స్కూల్ రన్నర్‌గా నిలిచింది. అండర్-19 విభాగంలో ప్రకాశ్ విద్యానికేతన్ విన్నర్‌గా, హీల్ స్కూల్ రన్నర్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించిన ఏస్ఆర్ విద్యానికేతన్ పాఠశాల డైరెక్టర్,రాముడు,శ్రీకాంత్ జోషి,ప్రిన్సిపాల్ వినోజ్ ,పాఠశాల సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

కొత్తకోట, సెప్టెంబర్17 : విశ్వకర్మ భగవాన్ జయంతిని మంగళవ